ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



షేక్ సుహానాహని (987/1000) | యం.పూజ (463/470) | షేక్ అకీబ్ (463/470) | జి. అఖిల 837/1000 | ఎస్. సుస్మిత 825/1000 | గోగు మహాలక్ష్మి (447/470) | కానగారి రేవతి (403/440) | జి.గురువెంకట్ (802/1000)



సయ్యద్ అఫ్సీన్ 435/440 | ఎస్‌కే నజ్మా 433/440 | బీవీఎస్ మారుతి 987/1000 | వెంకటశ్రీహర్ష (962/1000) | మానస (463/470) | పద్మావతి 902/1000

పామూరు: ఇంటర్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. పామూరు మండలంలో 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియెట్ బోర్డ్ శుక్రవారం ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సర ఇంటర్ ఫలితాల్లో పామూరు మండల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో అక్షర జూనియర్ కళాశాలకు చెందిన షేక్ సుహానాహని 987/1000, బైపీసీ ఇంగ్లిష్ మీడియంలో కొంగల వెంకట శ్రీహర్ష 962/1000 మార్కులతో సత్తాచాటారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఇంగ్లిష్ మీడియం ఎంపీసీలో ఎస్.వి.జూనియర్ కళాశాలకు చెందిన యం.పూజ (463/470), అక్షర జూనియర్ కళాశాలకు చెందిన కొర్రపాటి మానస (463/470), షేక్ అకీబ్ (463/470) మార్కులతో సత్తా చాటారు. సత్తా చాటిన విద్యార్థులను సీపీ రంగారావు, ఏలూరి సుబ్బారావు, మీసాల వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అభినందించారు.

జిల్లాలో కేజీబీవీ విద్యార్థుల సత్తా

జిల్లాలో ఎంపీసీ ఇంగ్లిష్ మీడియం ఉన్న 18 కళాశాలల్లో పామూరు కేజీబీవీ విద్యార్థులు సత్తాచాటారు. సీనియర్ ఇంటర్మీడియెట్‌లో డి.త్రివేణి 909/1000 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో టి.శ్రీదేవి 446/470 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానం, డి.హేమశ్రీ 443/470 మార్కులతో జిల్లాలో ద్వితీయ స్థానం సాధించింది. అదేవిధంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వి.స్రవంతి 664/1000 సాధించి కళాశాలలో ద్వితీయ స్థానం పొందింది. కాగా స్రవంతి తండ్రి బేల్దారీ మేస్త్రీ కాగా స్రవంతికి చిన్నతనంలోనే పోలియోకు గురై కాలు, చేయి పనిచేయవు. 7వ తరగతి నుంచి పామూరు కేజీబీవీలోనే చదువుతూ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. వీరిని పాఠశాల ఎస్‌వో కటకం సజన, ఏవో వాణి, అధ్యాపకులు అభినందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

మర్రిపూడి: ఇంటర్ మీడియెట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన బాలికలు అత్యంత ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 44 మందికి గాను 24 మంది, ఇంటర్ సెకండియర్ విద్యార్థులు 36 మందిగాను 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్టియర్‌లో ఏ. విజయలక్ష్మి ఎంపీసీ గ్రూపులో 470 కి గానూ 287 మార్కులు సాధించింది. అలాగే బైపీసీలో వి. మాన్విత 440 మార్కులకు గానూ 281 మార్కులు సాధించగా, సీఈసీలో జె. విజయలక్ష్మి 500 మార్కులకు గానూ 398 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పబ్లిక్ ఫలితాల్లో ఎంపీసీలో ఎంపీ పద్మావతి 1000 మార్కులకు గానూ 902 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే బైపీసీలో జి. అఖిల 1000 మార్కులకు గానూ 837 మార్కులు సాధించింది. అలాగే సీఈసీలో ఎస్. సుస్మిత 1000 మార్కులకు గానూ 825 మార్కులు సాధించింది. ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో తీర్ణులైన విద్యార్థులను ప్రిన్స్‌పాల్ బీసీహెచ్ అల్లూరయ్య, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ప్లస్ టు పాఠశాల విద్యార్థులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని శీలంవారిపల్లికి చెందిన కదిరి వెంకటనరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ 2 విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ ఇంగ్లిష్ మీడియంలో జి.గురువెంకట్ 802/1000 మార్కులతో ప్రథమ స్థానం, జూనియర్ ఎంపీసీలో గోగు మహాలక్ష్మి 447/470, బైపీసీ విభాగంలో కానగారి రేవతి 403/440 మార్కులతో సత్తా చాటారు. ఈసందర్భంగా వారిని కదిరి పార్థసారది, పాఠశాల డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, ప్రిన్సిపాల్ నాగి తిరుపతయ్య అభినందించారు.

కనిగిరి విద్యార్థుల సత్తా

కనిగిరి రూరల్: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కనిగిరి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో బైపీసీలో సయ్యద్ అఫ్సీన్ 435/440 మార్కులు, 433/440 మార్కులను ఎస్‌కే నజ్మా సాధించారు. ఎంపీసీలో 464/470 మార్కులను గడా కీర్తన సాధించింది. సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో బీవీఎస్ మారుతి 987/1000, బైపీసీలో 974/1000 మార్కులను నంబుల మానస సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులను విజేత ఐఐటీ నీట్ అకాడమీ కళాశాల కరస్పాండెంట్ పసుపులేటి అరుణోదర్, ప్రిన్సిపాల్ వేముల శ్రీరాములు, డైరెక్టర్ మాధవ, వలి అభినందించారు. అలాగే ఎమ్మెస్సార్ కళాశాలకు చెందిన అంపాబత్తుని తేజశ్విని 465/470 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ టి. వెంకటరెడ్డి తెలిపారు.

హెచ్‌ఎంపాడు కేజీబీవీలో 90 శాతం ఉత్తీర్ణత

హనుమంతునిపాడు: స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాల్లో మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థులు 85 శాతం, రెండో సంవత్సరం విద్యార్థులు 90 శాతం పాస్ అయినట్లు ఎస్‌ఓ కె. ఇందిరా సుహాసిని తెలిపారు. జి. మాధురి 955/1000 మార్కులు, డి. యామిని 955/1000 మార్కులు సాధించి పాఠశాలో మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరంలో వి.శ్రావణి 455 /500 మార్కులు సాధించినట్ల తెలిపారు.



పామూరు కేజీబీవీ విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థుల సత్తా

కొండపి (మర్రిపూడి): ఇంటర్ ఫలితాల్లో కొండపి ప్రభుత్వ కళాశాలలో బైపీసీ చదువుతున్న టి. దివ్య 975 మార్కులు సాధించిందని కొండపి కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. గురుకుల పాఠశాలలో బైపీసీ చదువుతున్నా జె. స్వాతి లక్ష్మి 964, ఉప్పలపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో వి. ఉదయ్ లక్ష్మి 832, కొండపి ప్రయివేట్ కళాశాలలో బైపీసీ విద్యార్థి షేక్ ఫర్హానా 979 మార్కులు సాధించింది.

గురుకుల విద్యార్థుల ప్రతిభ

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల జూనియర్ కాలేజీలో విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఎం. బ్లెస్సీ 470 మార్కులు, ఎన్. సుష్మ 924 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి వివరించారు. ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం ఎంపీసీలో టి. జ్యోతి 426, బైపీసీలో టి. సాయిరాం 422, సీఈసీలో టి. సింధు 400, హెచ్‌ఈసీలో జి. పవన్‌కుమార్ 385 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సీహెచ్ తులసి 967 మార్కులు, బైపీసీలో యు. సంధ్య 969, సీఈసీలో పి. హేమంత్ 789, హెచ్‌ఈసీలో జి. అభిషేక్ 812 మార్కులు సాధించినట్లు కాలేజి ప్రిన్సిపాల్ సౌజన్య వివరించారు.

సత్తాచాటిన పేదింటి విద్యార్థిని



తన్నీరు దివ్య

కొండపి (మర్రిపూడి): మండలంలో శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో తన్నీరు దివ్య అనే పేదింటి విద్యార్థిని సత్తాచాటింది. కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ చదివి 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించింది. దివ్యది సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామం. తన్నీరు దివ్య తల్లిదండ్రులు సుజాత, వెంకటరావు కూలి పనులు చేసుకుంటూ చదివించారు. వాళ్లు మాట్లాడుతూ మాది చాలా పేద కుటుంబం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన అమ్మ ఒడి ద్వారా వచ్చిన డబ్బులు అమ్మాయి చదువుకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. దివ్య మాట్లాడుతూ మంచి మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు, కళాశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. దివ్యను కళాశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

కొండపి అభివృద్ధికి ఒక్క అవకాశం ఇవ్వండి

సింగరాయకొండ (మర్రిపూడి): కొండపి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ లోని వనస్థపురంలో శుక్రవారం రాత్రి వైఎస్సార్ సీపీ అభిమానుల ఆత్మీయ సమావేశంలో మంత్రి సురేష్ మాట్లాడారు. సాగు, తాగునీటి కొరత తీర్చడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పొన్నలూరు ఎంపీపీ కె. మాధవరావు, మాజీ సర్పంచ్ తన్నీరు కొండయ్య, మసనం వెంకట్రావు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్



కామేపల్లిలో నాయకులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

కొండపిలో సేవ చేసేందుకే వచ్చా!

జరుగుమల్లి: కొండపి నియోజక వర్గానికి సేవ చేసేందుకు వచ్చానని.. ఒక్క అవకాశం ఇవ్వాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ అన్నారు. కామేపల్లిలో శుక్రవారం పర్యటించారు. రెండు ఎస్సీ కాలనీల్లో మాట్లాడుతూ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, నాగినేని భాస్కర చౌదరి, జరుగుమల్లి బత్తిన మనోహర్, కొండయ్య, చింతల ఆదినారాయణ, చాగంటి కొండయ్య, దుంపా అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే పేద ప్రజల సంక్షేమం



హాజీపురం ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు



కొండారెడ్డిపల్లి పంచాయతీలోని నీలకంఠాపురం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

హనుమంతునిపాడు: జగనన్నతోనే పేద ప్రజల సంక్షేమం ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్య మవుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. శుక్రవారం మండల పరిధి నీలకంఠాపురం, హాజీపురం ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో మళ్లీ రాజన్న రాజ్యం రావాలన్నా, ప్రతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలన్నా.. రాష్ట్రానికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరిగి సీఎం కావాలన్నారు. అందుకు మనమంతా రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్, ఎంపీ అభ్యర్థిగా చేగిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. జగనన్న గత ఐదేళ్లలో ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వం అందించిన నవరత్నాల సంక్షేమ ఫలాలు అందించారన్నారు. చంద్రబాబు పాలనలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదని ఆరోపించారు. ఇంటింటికీ తిరిగి కార్యకర్తలతో, ఓటర్లతో మాట్లాడి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామి రెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, గ్రామ సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ, ఉపసర్పంచ్ ఏరువ వెంకట రెడ్డి, గృ హసారథులు కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ గాయం సుధాకర్ రెడ్డి, మైనార్టీ సంఘ అధ్యక్షుడు షేక్ మౌలాలి, గ్రామ కన్వీనర్ చిట్యాల నాగార్జున్ రెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, కలుకూరి చిన్న, రాజు, హనుమంతునిపాడు సర్పంచ్ కత్తి రాజా రావు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం తినుబండారాలు తయారు చేయాలి

పామూరు: తినుబండారాలు, ఐస్‌క్రీమ్స్ తయారీదారులు నిబంధనలు అనుసరించి వాటిని తయారుచేసి విక్రయించాలని ఫుడ్ కంట్రోలర్ ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రమైన పామూరులో ఐస్‌క్రీమ్స్ తయారు చేస్తున్న కేంద్రాలపై ఒంగోలు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నరసింహుడు, పలువురు బృదం ఐస్‌క్రీమ్స్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. నిబంధనలు అనుసరించని వారికి నోటీసులు జారీచేశారు. వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకట మోహన్, ప్రకాశం జిల్లా జనరల్ సెక్రటరీ బి.మంజునాథ్ పాల్గొన్నారు.

సెబ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

సింగరాయకొండ(మర్రిపూడి): ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిల్వలు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు సెబ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె. శ్రీనివాసులు అన్నారు. సింగరాయకొండ సెబ్ సర్కిల్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు.

గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

కొండపి(మర్రిపూడి): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని కొండపి సీఐ పాండు రంగారావు అన్నారు. శుక్రవారం కట్టవారిపాలెంలో స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. నిర్భయంగా ఓటు వినియోగించుకోవచ్చన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం



ఇంటింటి ప్రచారంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు

కనిగిరి రూరల్: త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక నాలుగో వార్డులో స్థానిక కౌన్సిలర్లు నక్కా ఉమాదేవి, రామనబోయిన ప్రశాంతి, నక్కా రామకృష్ణా, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, పాపసాని కృష్ణారెడ్డి, కొలగాని సుబ్బయ్య, ఎంఎస్ శ్రీనుల ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఇంటింటికీ ఎన్నికల ప్రచారం కార్యక్రమం శుక్రవారం రాత్రి జరిగింది. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణ రెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. స్థానిక నాయకులు చంద్ర మౌళీశ్వరరెడ్డి, పాపసాని శేఖర్‌రెడ్డి, పులి శ్రీను (డీష్,) సంగీత, అట్లా కృష్ణారెడ్డి, చెంచల ఆదాం, అంజి, పిడుగు సుబ్బారెడ్డి, కసిరెడ్డి రామ సుబ్బారెడ్డి, మూలే యోగిరెడ్డి, డి. రవి, సుధాకర్ రెడ్డి, చిలకల శివరామి రెడ్డి, నల్లబాల రత్తమ్మ, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజు, వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, దేవకి వెంకటేశ్వర్లు, కె. లక్ష్మీ మోహన్,బసిరెడ్డి పిచ్చిరెడ్డి, తమ్మినేని సుజాత, డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, సిరుప గోవర్ధన్ రెడ్డి, చింతం శ్రీను, దాసరి మురళీ, సిద్దారెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, జి. అబ్రహం లింకన్, ఎస్‌కే ఖాజా, మీరావలి, చెరుకూరి చిన కాశయ్య, రసూల్, కౌన్సిలర్లు దేవరాజ్, దేవకి సత్యావతి, ఎస్‌కే ఖాశింసా, సీహెచ్ కిషోర్, కంటు గురవయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాతను సీఎంగా చేసుకుందాం

పామూరు: సంక్షేమ పథకాలు ఆగిపోకుండా కొనసాగేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి అన్నారు. శుక్రవారం పామూరులోని డి.వి.పాలెం, చెన్నకేశవనగర్, కలాంసెంటర్‌లలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, షేక్ నాయబ్‌రసూల్, షేక్ చాంద్‌బాషా, పువ్వాడి వెంకట సుజాత, యాదాల సాయికిరణ్, పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ అబ్దుల్, జె.గోవిందయ్య, యాటా రాఘవేంద్ర, యం.నారాయణ రెడ్డి, షేక్.గయాజ్, చల్లా సుబ్బారావు, పఠాన్ రసూల్‌ఖాన్, చెనికల శ్రీను, గాయకవాడ సుభాషిణి, పద్మ, జి.వెంకటేశ్వరరెడ్డి, ఎంఏటీ నాయబ, మీరావలి, పుట్లూరి శివ, శ్రీరాం శ్రీను, ఓగూరి ఏడుకొండలు, గుర్రం వెంకటేశ్వర్లు, జాజం శ్రీరాములు, పోకూరి బాల, పోలేపల్లి బాల సిద్దయ్య, బారా షరీఫ్, ఆంజనేయరెడ్డి, సీహెచ్ బాలిరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు బూటకపు హామీలు ప్రజలు నమ్మరు

వెలిగండ్ల: ఆచూకీ కోల్పోయే పార్టీలు టీడీపీ, బీజేపీ, జనసేనలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ సతీమణి, హుస్సేన్‌పురం సర్పంచ్ దద్దాల మంజుభార్గవి అన్నారు. మండలంలోని పద్మాపురం, హుస్సేన్‌పురం తమ్మినేనిపల్లి, బొంతగుంట్ల, పెరుగుపల్లి, నర్సమాంబాపురం, వీరారెడ్డిపల్లి, బల్లవరం, మొగల్లూరు గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్, మంజుభార్గవి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మీ, మండల స్థాయి నాయకులకు తమ్మినేనిపల్లి, పద్మాపురం గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో మంజుభార్గవి మాట్లాడారు. నాయకులు టి. మేరిపుష్ప, రామన తిరుపతిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, పొల్లా సుబ్రమణ్యం, కాకర్ల వెంకటేశ్వర్లు, వై. నాగూర్‌యాదవ్, తమ్మినేని శివరామయ్య, వెలిగండ్ల సర్పంచ్ టి. సురేష్, యెలికె రమణయ్య, యెలికె నారాయణ, చిలకల కోటేశ్వరమ్మ, ఉండేల వెంకటరెడ్డి, శ్యామల కృష్ణారెడ్డి, మహేంద్ర, టి. నవకుమార్, రవీంద్ర, రమణారెడ్డి, బసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, దశరథ, భాస్కర్, ఆవుల తిరుపతిరెడ్డి, కె. వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మంజుభార్గవి, నాయకులు

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరికలు

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు నచ్చి టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా వలసలు వస్తున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని మొగళ్లూరులో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పీడీసీసీ జిల్లా చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి పర్యటించారు. మొగళ్లూరులో వీరికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. హుస్సేన్‌పురానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 15 కుటుంబాలు, మొగళ్లూరుకు చెందిన 12 కుటుంబాలు టీడీపీ కార్యకర్తలు దద్దాల నారాయణయాదవ్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. యరజాల ఓబయ్య, కొటికల శ్రీను మరికొందరు పార్టీలో చేరారు. మండల కన్వీనర్ గజ్జల వెంకట రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు, వై. నాగూర్ యాదవ్, టి. సురేష్, స్వప్న, యెలికె రమణయ్య, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, తమ్మినేని శివరామయ్య, పల్నాటి భాస్కర్‌రెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, గూడూరి అనీల్, చిలకల నారాయణరెడ్డి, ఉండేల వెంకటరెడ్డి పాల్గొన్నారు.



మొగళ్లూరులో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

వైఎస్సార్ సీపీకి మైనారిటీలు వెన్నెముక

సీఎస్‌పురం (పామూరు): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులు వైఎస్సార్ సీపీకి వెన్నెముక అని పార్టీ కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని కోవిలంపాడులో గురువారం రాత్రి ఏర్పాటు చేసి ముస్లిం సోదరుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ముస్లిం సోదరులకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ అండగా నిలిచారని గుర్తుచేశారు. ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విభాగాల్లో ముస్లింలకు ప్రాముఖ్యం ఇస్తున్నారన్నారు. మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భువనగిరి వెంకటయ్య, గోను చంద్రోఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



కోవిలంపాడులో దద్దాలను సన్మానిస్తున్న ముస్లిం సంఘ నాయకులు

నేడు వైఎస్సార్ సీపీ మండల సమావేశం

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని దేవి సీఫుడ్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో శనివారం వైఎస్సార్ సీపీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

28 మద్యం సీసాలు స్వాధీనం

పామూరు: నిబంధనలకు మించి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై యం.సైదుబాబు తెలిపారు. అతని వద్ద 28 క్వార్టర్ బాటిళ్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

9 మద్యం సీసాలు పట్టివేత

కొండపి (మర్రిపూడి): మండల కేంద్రం కొండపిలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు కొండపి ఎస్సై క్రిష్ణబాజీ బాబు తెలిపారు. శుక్రవారం కొండపి గొడుగులపాలెంలో మునగల ఏడుకొండలు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని నిందుతుడి వద్ద 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

నేడు చెవిరెడ్డి భాస్కర రెడ్డి రాక

టంగుటూరు: ఒంగోలు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి టంగుటూరు మండల నాయకులతో పరిచయ కార్యక్రమం కోసం శనివారం రానున్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు తెలిపారు. టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంగణంలో ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



టంగుటూరులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న చింతపల్లి హరిబాబు

కిరణ్‌ను పరామర్శించిన మంత్రి సురేష్

జరుగుమల్లి: మండల పరిధిలోని చిరికూరపాడులో ఇటీవల ప్రమాదవశాత్తూ గాయపడిన నలదల కిరణ్‌ను పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజక వర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల పొగాకు బ్యారన్‌లో జరిగిన ప్రమాదంలో అతనికి గాయాలయ్యాయి. విషయం తెలిసిన మంత్రి సురేష్ శుక్రవారం కిరణ్ పరామర్శించారు. పిన్నిక శ్రీనివాసరావు, జడా రిచర్డ్స్, బత్తిన మనోహర్, పాలడుగు వీరయ్య, గుంటూరి వీరబాబు పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తూ గాయ పడిన కిరణ్ ను పరామర్శిస్తున్న మంత్రి సురేష్

SHRIRAM Finance | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌సీయల్‌టీ బెంచ్-2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30-11-2022 ప్రకారం అనుమతిపొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిస్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడిఉన్నది. కంపెనీ యొక్క రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణం పొందిన ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు)/ హామీదారులకు తెలియచేయునది ఏమనగా, ఋణ సహాయం పొంది, ఆ తరువాత నెలసరి వాయిదాలను నిర్ణీత ఆఖరి తేది వరకు వడ్డీతో సహా మరియు అసలు తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారు. దాని పర్యవసానంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిచే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన ఆదేశాలు/ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలు లో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసీ చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ చేయడమైనది. కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

నిర్ణీత సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేయడానికి ఋణగ్రహీతల దృష్టికి తీసుకురావటమైనది.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు : 1) చిడిపోతు సుబ్బారావు, తండ్రి: వెంకయ్య, రెసిడెన్స్ డోర్ నెం.4-23, చెల్లెమ్మతోట, పోలేరమ్మ గుడి దగ్గర, టంగుటూరు (పోస్ & మం), ప్రకాశం జిల్లా. 2) చిడిపోతు పద్మావతి, భర్త: సుబ్బారావు, రెసిడెన్స్ డోర్ నెం.4-23, చెల్లెమ్మతోట, పోలేరమ్మ గుడి దగ్గర, టంగుటూరు (పోస్ & మం), ప్రకాశం జిల్లా. 3) రవి వెంకటేశ్వర్లు, తండ్రి: రామయ్య, రెసిడెన్స్ డోర్ నెం.3-72/ఏ, మూలగుంటపాడు (వి), సింగరాయకొండ (మ), ప్రకాశం జిల్లా.

లోను A/c No. DARSITF1608300002

NPA తేది	31-03-2021
డిమాండ్ నోటీసు తేది	18-03-2024
బకాయి మొత్తం	రూ.34,54,771 /-
లోను ఋణం మొత్తం	రూ. 25,00,000 /-

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఆస్తి చిరునామా : దస్తావేజు నెం.6792/2016 ప్రకారం షెడ్యూలు ఆస్తి చిడిపోతు సుబ్బారావు, తండ్రి: వెంకయ్య పేరుతో కలదు. ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామ పంచాయతి, టంగుటూరు గ్రామ సర్వే నెం.1319 నందలి ఎ.2.00 సెంట్లు మరియు అందులోని ఎ.0.21 సెంట్లు లేదా 195 లింకుల అర్బన్ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: సి.నరసింహారావు యొక్క భూమి-405 లిం॥లు, పడమర: సి.కోటేశ్వరరావు యొక్క భూమి-405 లిం॥లు, ఉత్తరం: డొంక రోడ్డు-52 1/3 లిం॥లు, దక్షిణం: జి.అంజయ్య యొక్క భూమి-52 1/3 లిం॥లు,. ఈ హద్దుల మధ్య ఎ.0.21 సెంట్లు లేదా 195 లింకులు లేదా 0.085 హెక్టార్లు లేదా 1016 4/9 చ॥గ॥లు.

కావున పైన పేర్కొన్న పరిస్థితులను బట్టి పైన పేర్కొన్న ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీత(లు) మరియు / వారి హామీదారులు (ఎక్కడ వర్తించునో అక్కడ) పైన పేర్కొన్న డిమాండ్ నోటీస్ మొత్తం అనగా అసలు మరియు భవిష్యత్తు వడ్డీ మరియు అందుకు వర్తించే ఛార్జీలతో సహా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలో చెల్లించవలెనని తెలియచేయడమైనది. ఇందుకు విఫలమైనచో 60 రోజుల తర్వాత ఋణగ్రహీతలు మరియు తనఖాదారులపై సెక్షన్ 13(4) సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు వర్తించే నియమాలననుసరించి తదుపరి చర్యలు తీసుకోబడును.

దయచేసి గమనించండి పైన పేర్కొన్న చట్టం సెక్షన్ 13(13)ద్వారా ఏ ఋణగ్రహీత కూడా పైన నోటీసులో సూచించిన సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు లిఖిత అనుమతి లేకుండా తన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం ద్వారాగాని మరేదైనా విధంగా బదిలీగాని, లీజుగాని చేయకూడదు.

తేది: 12-04-2024
ప్రదేశం: దర్శి

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్: దర్శి :హెచ్.నెం.4-1468, 1వ అంతస్తు, పొదిలి రోడ్డు, ఆంధ్రాబ్యాంక్ పైన, దర్శి, ప్రకాశం జిల్లా-523247 (ఏ.పి)